క్లుప్తంగా

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



వినతిపత్రం ఇస్తున్న నాయికులు

జ్యోతినగర్: ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి నిరుపేదలు ఇళ్లు కట్టుకోవడానికి స్థలం కేటాయించాలని సీపీఎం ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో భూ పోరాటంలో బాగంగా బుధవారం రామగుండం కార్పొరేషన్ కార్పొరేటర్లు ఎన్వీ రమణారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్‌కు వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మకాలనీ సమీపంలో గుడిసెలు వేసుకుని 50 రోజులు పూర్తయ్యాయని, పేదలకు ప్రభుత్వం స్థలం అందించేలా కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వినతిపత్రాలు అందించినట్లు తెలిపారు. భాగ్య, స్వప్న, దేవక్క, సరిత, పుష్ప, సాగర్, సుజాత ఉన్నారు.

పని ప్రదేశాల్లో జాగ్రత్తలు పాటించాలి



కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రేణుకదేవి

ఓదెల: ఉపాధి కూలీలు పని ప్రదేశాల్లో జాగ్రత్తలు పాటించాలని ఎంపీపీ కునారపు రేణుకదేవి సూచించారు. ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆమె ప్రథమ చికిత్స కిట్లు పంపిణీ చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ శ్వేత, ఫీల్డ్ అసిస్టెంట్లు మల్లయ్య, సుధాకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి



మాట్లాడుతున్న ముల్మురి శ్రీనివాస్

కమాన్‌పూర్: అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీజేపీ నాయకులు ముల్మురి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రామగిరి మండలం సెంటినరీకాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసి రైతులు కన్నీరు పెడుతున్నారని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కోరారు. సమావేశంలో యాట భూమేశ్, మేరుగు శ్రీకాంత్, తొట్ల రాజు, అంకాల కుమారస్వామి, చెరుకు సుధాకర్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కమాన్‌పూర్: రామగిరి మండలంలోని సెంటనరీకాలనీ తెలంగాణ చౌరస్తాలో శ్రీలక్ష్మి గార్డెన్స్ నిర్వాహకులు నమిలికొండ ధర్మేందర్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రామగిరి ఎస్సై కటికె రవిప్రసాద్ ప్రారంభించారు. పీవీ రావు, గంట వెంకటరమణారెడ్డి, నల్లవెల్లి శంకర్, తన్నీరు ప్రదీప్, ఒర్రె సురేశ్, కూన నగేష్, పబ్బ సదానందం, దేవనపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు



శ్రీనిధిని అభినందిస్తున్న నాయకులు

కమాన్‌పూర్: ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో 334 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన రాధారపు శ్రీనిధిని బుధవారం కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు వేరువేరుగా సన్మానించారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకొని కార్పొరేట్ కళాశాలలు సాధించని ఘనత శ్రీనిధి సాధించడాన్ని ఇరు పార్టీల నాయకులు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకలు దుద్దిళ్ల శ్రీనుబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు, సర్పంచ్‌లు ఆకుల ఓదెలు, కట్కం రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపీటీసీలు కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

✦ బీమా చెక్కులు పంపిణీ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం అందుగులపల్లికి చెందిన పాలవేన పద్మ ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మరణించగా ఆమె కుటుంబీకులకు రూ.2లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అందించారు. ఎలిగేడు మండలం బురహాన్‌మియా పేటకు చెందిన రమణారెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబీకులకు కూడా చెక్కు అందించారు.

‘పది’లో ప్రభుత్వ స్కూళ్ల సత్తా

- జిల్లాలోని 33 ప్రభుత్వ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత
- నాలుగు కేజీబీవీల్లోనూ..
- 10జీపీఏ సాధించిన పలువురు విద్యార్థులు



స్నేహ, సాత్విక, శశిప్రియ, సంకీర్తన, నిఖిల, సాత్విక, రాజకుమారి, అరుణ్‌కుమార్, కాసు శృతి, ఆర్.చరణ్‌తేజ్, కె.తేజస్వి, హంసిక, అక్షయ, నిక్షిత, శ్రీజ, ఎ.వైష్ణవి, ఎస్.అక్షర, ఎం.రక్షిత, సాయిచైతన్య, జి.మమత, గాజుల సృజన, అమూల్య, అమూల్య, పి.హరిచరణ్

పెద్దపల్లిరూరల్: జిల్లాలో పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు సత్తా చాటారు. జిల్లావ్యాప్తంగా 7937 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయగా 7332 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా 9వ స్థానాన్ని దక్కించుకుంది. జిల్లావ్యాప్తంగా 33 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, నాలుగు కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణులయ్యారు.

పెద్దపల్లి మండలంలో..

పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ పాఠశాలకు చెందిన సాత్విక, బ్రాహ్మణపల్లికి చెందిన మద్దూరి శశిప్రియ 9.7 జీపీఏ సాధించారు. రాఘవాపూర్ పాఠశాల విద్యార్థినులు సాయికీర్తన, నిఖిల, పెద్దపల్లి గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని స్నేహ 9.5 జీపీఏ సాధించారు.

సత్తా చాటిన బాలుర గురుకులం విద్యార్థి

ధర్మారం: మండలంలోని నందిమేడారం తెలంగాణ రాష్ట్ర బాలుర గురుకులంలో 99శాతం విద్యార్థులు పాసయ్యారు. ఆదర్శ ప్రభుత్వ పాఠశాలలో 94శాతం, దొంగతుర్తి పాఠశాలలో 94శాతం, కటికనపల్లి పాఠశాలలో 95శాతం, నందిమేడారంలో 98శాతం, నర్సింహులపల్లి పాఠశాలలో 92శాతం ఉత్తీర్ణత సాధించారు.

కమాన్‌పూర్ మండలంలో 95.6శాతం

కమాన్‌పూర్: మండలంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 95.6శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో పల్లెపాటి సంపత్‌రావు తెలిపారు. కమాన్‌పూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి అక్షయ 9.8 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఎ.అంజలి 9.7, రొంపికుంట పాఠశాలకు చెందిన కె.అజయ్ 9.7, సీ.హెచ్ సుప్రియ 9.5 జీపీఏలు సాధించారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్: సుల్తానాబాద్ హైస్కూల్‌లో 21మంది ఉత్తీర్ణత సాధించారు. సుల్తానాబాద్‌లోని బాలుర హైస్కూల్‌లో 25మంది ఉత్తీర్ణత సాధించగా ఆకాష్ 9.3జీపీఏ సాధించినట్లు హెచ్‌ఎం శారద తెలిపారు. బాలికల హైస్కూల్‌లో 24మంది ఉత్తీర్ణత సాధించారు. పూసాల హైస్కూల్‌లో 10మంది ఉత్తీర్ణత సాధించారు. రాజకుమారి 9.5 జీపీఏ సాధించింది.

మంథని పరిధిలో..

మంథని: మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్‌పల్లి మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ వందశాతం ఫలితాలు సాధించింది. మంథనిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి హంసిక 9.8 జీపీఏ సాధించింది. మైనార్టీ బాలికల పాఠశాలలో అందరూ పాసయ్యారు.

కస్తూర్బాలో 92శాతం ఉత్తీర్ణత

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ సంతోష్‌నగర్ ఏరియాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి చెందిన ఆవుల దీప్తి, ఆడెపు శ్రీవిణ్య 9.0 జీపీఏ సాధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వరూప తెలిపారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సెక్టార్–3 సింగరేణి పాఠశాలలో 90శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో 90.13శాతం

సుల్తానాబాద్‌రూరల్: గర్రెపల్లిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు 99శాతం ఉత్తీర్ణత సాధించారు.

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎ.సాత్విక 9.5 జీపీఏ సాధించింది. పాలకుర్తి, ముంజంపల్లి గ్రామ పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.

మోడల్ స్కూల్ విద్యార్థుల సత్తా

రామగుండం: లింగాపూర్ మోడల్ స్కూల్, కేజీబీవీ, గురుకుల విద్యాలయాల్లో రామగుండం విద్యార్థులు సత్తా చాటారు. లింగాపూర్ ఆదర్శ విద్యాలయంలో అరుణ్‌కుమార్, శృతి, తేజస్వి, చరణ్‌తేజ్ 9.7 జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ సారాతస్నీమ్, ఇన్‌చార్జి హెచ్‌ఎం యశ్వంత్ తెలిపారు.



ఆకాశ్

రెండు పాఠశాలల్లో వందశాతం..

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఎ. వైష్ణవి 9.7 జీపీఏతో టాపర్‌గా నిలిచింది. ధూళికట్ట జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణులయ్యారు. ఎస్.అక్షర 9.5 జీపీఏతో టాపర్‌గా నిలిచింది.

మూడు స్కూళ్లలో వందశాతం

ఓదెల: మండలంలోని కనగర్తి, పొత్కపల్లి, కొలనూర్ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పొత్కపల్లి పాఠశాలకు చెందిన పి.హరిచరణ్ 9.8, పి.అమూల్య 9.7 జీపీఏ సాధించారు.

కాల్వశ్రీరాంపూర్ మండలంలో..

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన వారిలో సాయి చైతన్య 9.7, జి మమత 9.5, మల్యాల మోడల్ స్కూల్‌కు చెందిన గాజుల సృజన 9.5, మొగిలి అమూల్య 9.5, క్రీసెంట్ హైస్కూల్లో పి వైష్ణవి 9.7, అభినయ్ 9.7, అశ్వంత్ 9.5, అనిరుద్ 9.5 సాధించారు. అత్యధిక ర్యాంకులు పొందిన విద్యార్థులను ఎంఈవో రాజయ్య, ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, హెచ్‌ఎంలు అభినందించారు.

అందరూ సీపీఆర్ విధానం తెలుసుకోవాలి

- ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని(రామగుండం): ప్రతిఒక్కరూ సీపీఆర్ విధానాన్ని తెలుసుకోవాలని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు బుధవారం అన్ని గనులపై సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు వెంటనే సీపీఆర్ ద్వారా ప్రథమ చికిత్స చేయడం, బాధితులను స్పృహలోకి ఎలా తీసుకురావాలో జీడీకే–5 ఓసీపీ ఉద్యోగులకు రెస్క్యూ సిబ్బంది ప్రాక్టికల్ ద్వారా వివరించారు. ఉద్యోగులతోనూ సీపీఆర్ చేయించారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ పానుగోటి శ్రీనివాస్, పిట్ సెక్రటరీ ఎస్.సదయ్య, అడిషనల్ మేనేజర్ రాములు, సంక్షేమ అధికారి ముహమ్మద్ ఫెరోజ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సీపీఆర్‌ను వివరిస్తున్న రెస్క్యూ సిబ్బంది

రైతులకు పరిహారం అందించాలి

కమాన్‌పూర్: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారికి ప్రభుత్వం పరిహారం అందజేయాలని కోరుతూ సీపీఐ నాయకులు బుధవారం తహసీల్దార్ దత్తు ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడంతో ధాన్యం తడిసి మొలకలు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు గౌతం గోవర్ధన్, కందుకూరి రాజరత్నయ్య, ప్రకాష్, దాసరి రామస్వామి పాల్గొన్నారు.

ఫొటో స్టోరీ: వడ్లకుప్పల కాడే కునుకు..



ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు రైతులు పడుతున్న కష్టాలు అన్నీ..ఇన్నీ కావు. వరుసగా కురుస్తున్న వర్షాలతో మాయిశ్చర్ రాకపోగా.. తూకం వేసిన బస్తాలను సైతం మిల్లులకు తరలించకపోవడంతో వారాల కొద్ది ధాన్యం కుప్పల వద్దే రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఉదయాన్నే సద్ది తెచ్చుకుంటున్న అన్నదాతలు చీకటి పడే వరకు కుప్పల వద్దే కాపలా కాస్తున్నారు. వరుసగా కురుస్తున్న వర్షంతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

వీవోఏల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి

మంథని: తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఐకేపీ వీవోఏలు 23 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వారితో వెట్టిచాకిరీ చేయిస్తోందని ఐకేపీ వీవోఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు జ్యోతి ఆరోపించారు. బుధవారం మంథనిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్, ప్రజాసంఘాల నాయకులు కొవ్వూరి రాజలింగు, రౌతు మల్లయ్య, కొండేల మారుతి, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్ల సందీప్ ఉన్నారు.

23వ రోజుకు చేరిన వీవోఏల సమ్మె

కమాన్‌పూర్: ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె బుధవారం 23వ రోజుకు చేరింది. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని వీవోఏలు డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు ప్రేమలత, కార్యదర్శి శివలీలా, రజిత, మేఘమాల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జ్యోతి

మండల స్థాయి అధికారుల బృందం పర్యటన

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంటలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో సెల్ఫ్ అసెస్‌మెంటు చేసుకున్న పనులను మండల స్థాయి పీర్ అధికారుల బృందం బుధవారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో 2023లో ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో చేపట్టిన పనుల వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం అన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాలరావు మాట్లాడుతూ పనులు పారదర్శకంగా చేసేందుకు ఈ బృందం పరిశీలన ఉపయోగపడుతుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఎస్‌డీఎఫ్ కింద మంజూరు చేసిన రూ.10లక్షల నిధులతో చేపట్టిన సిమెంటు రోడ్ పనులను తనిఖీ చేశారు. సర్పంచ్ మేచినేని సంతోశ్ రావు, నేపీవో సదానందం, ఎంపీవో కిరణ్, కార్యదర్శులతో కూడిన బృందం సభ్యులు, కారోబార్ తుమ్మ మధు, సీసీ శ్రీధర్ పాల్గొన్నారు.

ఐతరాజుపల్లిలో బీరప్ప పట్నాలు



బీరప్ప స్వామి పెద్దపట్నం

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని ఐతరాజుపల్లి గ్రామంలో కుర్మ కులస్తుల ఆరాధ్యదైవం బీరప్ప మహంకాళీ ఉత్సవాల్లో భాగంగా బుధవారం బీరప్ప పట్నాలు ఘనంగా నిర్వహించారు. పూజారులు బీరప్ప మహంకాళీ నాగవెల్లి(పట్నం)తో పాటు ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ నాయకుడు సదయ్యగౌడ్, ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్దకుర్మ సంఘం అధ్యక్షుడు రాజమల్లు, కుర్మ సంఘం అధ్యక్షుడు సంతోష్, ఉపాధ్యక్షుడు పోచాలు, కార్యదర్శి తిరుపతి, డైరెక్టర్లు ఐలయ్య, కనకయ్య, సంపత్ ఉన్నారు.

✦ బహుజనులంతా ఏకం కావాలి

పెద్దపల్లిరూరల్: బహుజనులంతా ఏకమైతే రాజ్యాధికారం సిద్ధించడం కష్టమేమీ కాదని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్ అన్నారు. సీఎం అభ్యర్థిగా ప్రవీణ్‌కుమార్ పేరును పార్టీ అధినేత్రి మాయావతి ప్రకటించడంపై పెద్దపల్లిలో బుధవారం హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ భరోసా సభ విజయవంతమైందన్నారు. నాయకులు రియాజ్, మధు, చంద్రశేఖర్, మహేశ్, సాధిక్, నరేశ్, ముస్తఫా పాల్గొన్నారు.

✦ ఘనంగా హనుమాన్ చందన పూజలు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని కనుకుల(మారుతినగర్) హనుమాన్ ఆలయంలో బుధవారం చందనం, హోమం పూజలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే మాలధారులకు బిక్ష ఏర్పాటు చేశారు.

✦ హనుమాన్ మాలధారులకు బిక్ష

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన హనుమాన్ మాలధారులకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు బుధవారం బిక్ష ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఎంపీటీసీ సదానందం, నాయకులు బాజీ పటేల్, రాణవేన శ్రీనివాస్, బంగారి రమేశ్, రాయమల్లు సేట్, రామణయ్య, సతీశ్, సదయ్య, ఆరెల్లి రమేశ్, క్రాంతి పాల్గొన్నారు.

✦ అనారోగ్యంతో ఎన్ఆర్ఐ మృతి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వేముల కాశీనాథం(56)అనారోగ్యంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులను సర్పంచ్ మల్లారెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతిగౌడ్, నాయకులు వేమారెడ్డి, శ్రీనివాస్, యాదగిరి పరామర్శించారు.

✦ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం కోసం స్థల పరిశీలన

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం కోసం బుధవారం ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి స్థల పరిశీలించారు. ఈప్రాంత రైతులు మొక్కజొన్న విక్రయించేందుకు మార్కెట్ సదుపాయం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాగా ఎమ్మెల్యే సూచన మేరకు కొనుగోలు కోసం స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో స్థల పరిశీలన చేసినట్లు వారు తెలిపారు.

రైతులను అన్నివిధాలా ఆదుకుంటాం

పాలకుర్తి: అకాలవర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మండంలోని పుట్నూర్ గ్రామ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అధికారులతో ఫోన్లో మాట్లాడారు. మిల్లర్ల నుంచి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరపాలని ఆదేశించారు. పుట్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంజపూరి నవీన్, నాయకులు సాగర్, రాజేశం, రమేశ్ పాల్గొన్నారు.



అధికారులతో ఫోన్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఎల్లమ్మ తల్లికి బోనాలు

మండల పరిధిలోని కుక్కలగూడుర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కుక్కలగూడుర్, వేంనూర్ సర్పంచులు కోం(డ్ర) చందర్, కోల లత, మేడిపల్లి సింగిల్‌విండో చైర్మన్ ప్రభాకర్, నాయకులు బొడ్డు రాయమల్లు, సాగర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని భక్త మార్కండేయ ఆలయంలో ఆలయంలో హోమం నిర్వహించారు. వలస మహేశ్ ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములకు అన్నదానం నిర్వహించారు. అనంతరం హనుమాన్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో నల్ల వెంకన్న శంకరయ్య, లింగమూర్తి, భాస్కర్, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, తిరుపతి, రాజమౌళి, వలస నీలయ్య పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న హనుమాన్ భక్తులు

ఆర్టీసీ ఉద్యోగి కుటుంబానికి ఆర్థికసాయం

గోదావరిఖనిటౌన్: కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఆర్టీసీ గోదావరిఖని డిపో ఉద్యోగి నంది కిష్టయ్య కుటుంబానికి తోటి సిబ్బంది అండగా నిలిచారు. రూ.74 వేలను డిపో మేనేజర్ పి.మల్లేశం చేతులమీదుగా బుధవారం అందజేశారు. డిపో ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ గీతాకృష్ణ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ సంధ్యారాణి, సిబ్బంది టి.కె.స్వామి, లింగయ్య, నబీసా, ఎల్.జె.రెడ్డి, లక్ష్మణ్, రాములు, రాజవీరు, జోసెఫ్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్న డిపో మేనేజర్ మల్లేశం

ఫొటో స్టోరీ: మా కోసమే కదా..



తడిచిన ధాన్యాన్ని కొనాలంటూ కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్‌చౌరస్తాలో బుధవారం రాస్తారోకో చేపట్టారు. ఇదే సమయంలో ట్రాక్టర్‌పై అటు వైపు వచ్చిన ఓ రైతన్న అక్కడే ట్రాఫిక్‌లో చిక్కుకున్నాడు. తమ కష్టాలపైనే ధర్నా చేస్తున్నారు కదా.. అని తన సెల్‌ఫోన్‌లో రాస్తారోకో వీడియోను చిత్రీకరించి.. స్నేహితులకు పంపుతూ ఇలా కనిపించాడు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

పారిశుధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలి

సుల్తానాబాద్‌రూరల్: గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలని ఎంపీపీ బాలాజీరావు ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామాన్ని బుధవారం ఎంపీడీవో శశికళతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ కార్యదర్శులు సమ్మె చేస్తున్నప్పటికీ పనుల్లో జాప్యం చేయొద్దని సూచించారు.